రాగిజావతో సంపూర్ణ ఆరోగ్యం

- సంపూర్ణ పోషకాహారం అందించడమే లక్ష్యం


బంగారుపాళెం: ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాగిజావ అందజేస్తున్న నేతలు, టీచర్లు

బంగారుపాళెం: విద్యార్థులకు సంపూర్ణ పోషకాహారాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ అమరావతి అన్నారు. జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు రాగిజావ అందజేశారు. బంగారుపాళెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీపీ పాల్గొని మాట్లాడారు. నేటి నుంచి విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి ముందుగా ప్రతి మంగళ, గురు, శనివారాల్లో రాగి జావ అందిస్తామన్నారు. జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కుమార్‌రాజా, ఎంఈఓ నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు. మొగిలి వెంకటగిరిలో సర్పంచ్ దీప్తిరెడ్డి పిల్లలకు రాగి జావ పంపిణీ చేశారు. సర్పంచ్ ఉమాదేవి, ఎంపీటీసీ ఉష, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు కిషోర్‌కుమార్‌రెడ్డి, యూత్ ఉపాధ్యక్షుడు మహేంద్ర, కోఆప్షన్ సభ్యుడు ఫిరోజ్‌అహ్మద్, చాను, భరత్‌రెడ్డి, ఇన్‌చార్జి హెచ్‌ఎం రాధాకృష్ణ పాల్గొన్నారు.

ఐరాలలో..

ఐరాల: విద్యార్థులు రాగిజావ తీసుకోవడంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐరాల సర్పంచ్ గుణవతి అన్నారు. మంగళవారం స్థానిక ఉన్నత పాఠశాలలో ఇన్‌చార్జ్ విజయ లక్ష్మి ఆధ్వర్యంలో జగనన్న గోరు ముద్దలో భాగంగా విద్యార్థులకు రాగిజావ అందజేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ హెచ్‌ఎం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందించేందుకు వారంలో మూడు రోజులు జావ ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. పేరెంట్స్ కమిటీ చైర్మన్ రవీంద్రరెడ్డి, సభ్యులు నందకుమార్ పాల్గొన్నారు.

పోషకాహారం రాగిజావ..

గుడిపాల: పోషక విలువలతో కూడిన ఆహారం రాగిజావ అని ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, జెడ్పీవైస్ చైర్మన్ రమ్య అన్నారు. మంగళవారం నరహరిపేట జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు రాగిజావ అందజేశారు. సర్పంచ్ రజనీకాంత్, హెచ్‌ఎం సబర్మతి. వైఎస్సార్ పార్టీ నేతలు శిలంబరసన్, సాయి, సుశేంద్రా రెడ్డి పాల్గొన్నారు.

విద్యారంగానికి పెద్దపీట

తవణంపల్లె: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నారని తొడతర సర్పంచ్ రాధిక, మల్లకుంట సర్పంచ్ రంజిత్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం జగనన్న గోరు ముద్ద కార్యక్రమంలో భాగంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు రాగిజావాను అందజేశారు.


ఐరాలలో...


తొడతర హైస్కూల్లో..

యాదమరిలో..

యాదమరి: మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రాగిజావను మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


గుడిపాలలో..


కృష్ణాపురం హైస్కూల్లో .


యాదమరి ఉన్నత పాఠశాలలో..

క్లుప్తంగా

సద్వినియోగం చేసుకోండి

గుడిపాల: ఫ్యామిలీ డాక్టర్ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని 104 డాక్టర్ ప్రశాంతి అన్నారు. మంగళవారం వసంతాపురం వైఎస్సార్ క్లినిక్ భవనంలో గర్భిణులు, బాలింతలు, బీపీ పేషెంట్స్‌కు వైద్యసేవలను ఆమె అందజేశారు. అనంతరం ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఏఎన్‌ఎం జబసెల్వి, ఎంఎల్‌హెచ్‌పీ ఉమామహేశ్వరి, సూపర్‌వైజర్ విజయ, ఆశావర్కర్ సుజిమ పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌కు పది ప్రశ్నపత్రాలు

ఐరాల: ఏప్రిల్ 3వ తేదీ నుంచి జరగనున్న పదవ తరగతి పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నాయి. ఎంఈఓ వేణుగోపాల్‌రెడ్డి స్టేషన్ ప్రాంగణంలో ప్రశ్నపత్రాలను సరిచూసుకుని ప్రత్యేక బాక్స్‌లో భద్రపరిచి వాటికి సీల్ వేశారు. బాక్స్‌లను పోలీస్‌స్టేషన్‌లో భద్రపరిచారు.

బంగారుపాళెం: పది పరీక్ష ప్రశ్న పత్రాలు బంగారుపాళెం పోలీస్‌స్టేషన్‌కు చేరాయి. ప్రశ్నపత్రాలను సీఐ నరసింహారెడ్డి పర్యవేక్షణలో కస్టోడియన్ అధికారులు పార్థసారథి, భాస్కర్ రావు, పరీక్షకేంద్రాల చీఫ్ అధికారులు స్టేషన్ స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచారు.

శాస్త్రోక్తంగా చండీయాగం



చిత్తూరు రూరల్: చిత్తూరు మురకంబట్టులో మంగళవారం వైఎస్సార్‌సీపీ నేత వెంకటేశ్ ఆధ్వర్యంలో చండీయాగాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. ఈ తెలుగు సంవత్సరంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి మేలు జరగాలని, పాలన సుభిక్షంగా ఉండాలని, 2024లో జగనన్న మళ్లీ సీఎం కావాలని చండీయాగాన్ని నిర్వహించారు. ముందుగా కలశాలను అలంకరించి దీక్ష ధారణ చేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆయుఆరోగ్యాలతో ఉండాలని యాగ పూజలు చేశారు.

సకాలంలో వసూలు చేయాలి

చిత్తూరు కార్పొరేషన్: విద్యుత్ బిల్లులను సకాలంలో వసూలు చేయాలని ట్రాన్స్‌కో రూరల్ ఈఈ హరి తెలిపారు. మంగళవారం ఈఈ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో మాట్లాడారు. డివిజన్ పరిధిలో ప్రతినెలా రూ.6.50 కోట్లు విద్యుత్ బిల్లుల రూపేణా రావాల్సి ఉందన్నారు. అందులో ప్రభుత్వ బకాయిలు రూ.2 కోట్లు పోను మిగిలిన రూ.4.5 కోట్లలో 80 శాతం మాత్రమే ఈనెల వసూలు చేయడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. జగనన్న కాలనీల్లో సకాలంలో సర్వీసులు ఇవ్వాలన్నారు. డీఈలు జ్ఞానేశ్వర్, సుబ్రమణ్యం, ఏఈఈలు, సబ్‌ఇంజినీర్లు పాల్గొన్నారు.

వినూత్నంగా ఆలోచించాలి

చిత్తూరు కలెక్టరేట్ : విద్యార్థులు వినూత్నంగా ఆలోచించాలని డీఈఓ విజయేంద్రరావు అన్నారు. మంగళవారం నగరంలోని పీసీఆర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రాజెక్ట్ ఎక్స్ పో కార్యక్రమం నిర్వహించారు. అతిథిగా పాల్గొన్న డీఈఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, ప్రథమ్ సంస్థ సంయుక్తంగా 9వ తరగతి విద్యార్థులకు ప్రాజెక్ట్ ఎక్స్‌పో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రత్యేక తరగతుల ద్వారా బడ్జెట్ పొదుపు, ఖర్చు అంశాలపై విద్యార్థులకు వివరించారన్నారు. పాఠశాల హెచ్‌ఎం మీనాక్షి, జిల్లా సైన్స్ ఆఫీసర్ వెంకటరమణ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు అనుమతి


మంత్రితో చర్చిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ బాబు

కాణిపాకం(యాదమరి): కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు దేవదాయశాఖ అనుమతులు మంజూరు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ వెంకటేశు తెలిపారు. మంగళవారం అమరావతి సచివాలయంలో దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణరావుతో ఎమ్మెల్యే ఎంఎస్ బాబుతో కలిసి సమావేశమైనట్లు వెల్లడించారు. ఈ మేరకు పనులకు ఆమోదం లభించినట్లు వివరించారు.

నిత్యాన్నదానానికి రూ.2లక్షల విరాళం


విరాళం అందిస్తున్న దాత కృష్ణమూర్తి

కాణిపాకం(యాదమరి): కాణిపాకం నిత్యాన్నదానానికి రూ.2లక్షలు విరాళంగా దాతలు అందించారు. మంగళవారం దాతలు నెల్లూరుకు చెందిన శ్రీనాథ్‌రెడ్డి రూ.లక్ష, చిత్తూరుకు చెందిన కృష్ణమూర్తి రూ.లక్షను ఆలయ అధికారులకు అందించారు. ఆలయ సూపరింటిండెంట్ శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్ బాలాజీ నాయుడు, బాబు పాల్గొన్నారు.

పదిరోజుల్లోపు భూపరిహారం పంపిణీ

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాలో భూసేకరణకు సంబంధించి మంజూరైన పరిహారం సొమ్మును పదిరోజుల్లో నిర్వాసితులకు పంపిణీ చేయాలని కలెక్టర్ హరినారాయణన్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పకడ్బందీగా భూముల రీసర్వే చేయాలన్నారు. శ్మశాన వాటికలకు స్థలాలు కేటాయించేందుకు అసైన్డ్‌భూముల కన్వర్షన్‌ను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. జేసీ వెంకటేశ్వర్, డీఆర్ఓ రాజశేఖర్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌కో ఎస్ఈ పర్యటన


మాట్లాడుతున్న ఎస్ఈ కృష్ణారెడ్డి

చిత్తూరు రూరల్: చిత్తూరు రూరల్ సబ్‌డివిజన్ పరిధిలో ట్రాన్స్‌కో ఎస్ఈ కృష్ణారెడ్డి మంగళవారం పర్యటించారు. ఈసందర్భంగా తాళంబేడులో రూ.2 కోట్లతో మంజూరైన సబ్‌స్టేషన్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఎస్ఎస్ కొండలో రూ.25 లక్షల వ్యయంతో జరుగుతున్న లైన్ విస్తరణ పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. బాలగంగనపల్లెలో హైవే పక్కన నూతనంగా నిర్మించనున్న సబ్‌స్టేషన్ స్థలాన్ని చూశారు. చిత్తూరు టచ్చూరు రోడ్డు నిర్మాణ పరిసరా ప్రాంతాల్లో రెండు టవర్ల ఏర్పాటు పనులను పరిశీలించారు. అదేవిధంగా తాళంబేడు, ఎస్ఎస్ కొండ ప్రాంతంలో రూ.60 లక్షల వ్యయంతో 14 కిలోమీటర్లు ఏర్పాటు చేస్తున్న 11 కేవీ లైన్ల వివరాలను తెలుసుకున్నారు. రైతులకు నిరంతరం మెరుగైన విద్యుత్ సరఫరా ఇవ్వాలని మంత్రి పెద్దిరెడ్డి ఆదేశించారన్నారు. డీఈ జ్ఞానేశ్వర్, లక్ష్మి, ఏఈఈలు రాజా, సుధాకర్ పాల్గొన్నారు.

టీడీపీ ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలి


దాడిని ఖండిస్తున్న దళిత ప్రజాప్రతినిధులు

బంగారుపాళెం: అసెంబ్లీలో టీడీపీ ఎమ్మెల్యేలు వైఎస్సార్‌సీపీ దళిత ఎమ్మెల్యేలపై దాడి చేయడాన్ని పూతలపట్టు నియోజకవర్గ దళిత ప్రజా ప్రతినిధులు, నాయకులు తీవ్రంగా ఖండించారు. బంగారుపాళెంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద మంగళవారం దళితనాయకులు నిరసన తెలిపారు. టీడీపీ ఎమ్మెల్యేలపై అట్రాసిటీ కేసులను నమోదు చేయాలని డిమాండ్ చేశారు.బంగారుపాళెం జెడ్పీటీసీ సోమశేఖర్, తవణంపల్లె మాజీ ఎంపీపీ రవికుమార్, యాదమరి ఎంపీపీ సురేష్‌బాబు, జెడ్పీటీసీ సభ్యులు భారతి, దేవిక, మండల విప్ హేమచంద్ర పాల్గొన్నారు.

చిత్తూరు తహసీల్దార్ బదిలీ

చిత్తూరు రూరల్: చిత్తూరు తహసీల్దార్ పార్వతిని కుప్పానికి బదిలీ చేస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న కిరణ్‌కు బాధ్యతలను అప్పగించింది. రెండు రోజుల్లో కిరణ్ అదనపు బాధ్యతలను స్వీకరించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

ఘనంగా ఉగాది వేడుకలు

చిత్తూరు రూరల్: స్థానిక రెడ్డి భవన్‌లో గురుజాడ ఫౌండేషన్ చిత్తూరు వారి ఆధ్వర్యంలో శోభకృత్ ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా ఉగాది పంచాంగ పఠనం చేశారు. వందమందికి పెద్దబాలశిక్ష పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం జిల్లాలోని 20 మంది కవులతో ఉగాది కవి సమ్మేళనం నిర్వహించారు. హరికృష్ణారెడ్డి, జయచంద్ర, రఘుపతి, జ్ఞానశేఖర్ రెడ్డి, అశోకానంద రెడ్డి, అవధాని ఆముదాల మురళి, ఎల్ ప్రకాష్ రెడ్డి, రామకృష్ణ, గిరిధరన్ పాల్గొన్నారు.

రంజాన్‌కు ఇబ్బందులు లేకుండా చూడండి

చిత్తూరు అర్బన్: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని నగరంలోని మసీదులకు నీటి, విద్యుత్ సమస్య లేకుండా చూడాలని కోఆప్షన్ మెంబర్ అను, 31వ డివిజన్ కార్పొరేటర్ సయ్యద్, నేత మస్తాన్ మంగళవారం కమిషనర్ జె అరుణను కలిసి వినతి పత్రం అందజేశారు. రంజాన్‌కు ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు.

సంతకు వేలం రేపు

ఐరాల: పొలకల పంచాయతీలో 23వ తేదీ గురువారం ఉదయం 11 గంటలకు పంచాయతీ కార్యాలయం వద్ద ఆదాయ వనరులైన సంత, షాపింగ్ గదులు, ప్రైవేట్ బస్సుల నుంచి రుసుం వసూలు వేలం నిర్వహించనున్నట్లు మంగళవారం సర్పంచ్ వసంత, ఈఓ కుసుకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ధరావత్తు చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని కోరారు.

దళిత ఎమ్మెల్యేలపై దాడులు దారుణం

తవణంపల్లె: అసెంబ్లీలో వైఎస్సార్‌సీపీ దళిత ఎమ్మెల్యేలపై టీడీపీ ఎమ్మెల్యేలు దాడి చేయడాన్ని తవణంపల్లె మండల వైఎస్సార్‌సీపీ దళితనాయకులు ఖండించారు. తవణంపల్లెలో మండల పార్టీ దళితనాయకులు విలేకరులతో మాట్లాడారు. అసెంబ్లీలో దళిత ఎమ్మెల్యేలపై డీడీపీ ఎమ్మెల్యేలు దాడి చేయడం రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని వీరికి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పి ఇంటికి సాగనంపడం ఖాయమన్నారు. వైఎస్సార్సీపీలోనే దళితులకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పించి అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. జెడ్పీటీసీ సభ్యులు భారతి, మాజీ ఎంపీపీ రవిప్రసాద్, వైఎస్సార్‌సీపీ దళితనాయకుడు మధుకుమార్, మురుగన్, చిట్టిబాబు, సుధాకర్,డేవిడ్, పరదేశి, దేవరాజులు, మణిరాజ్, చిన్నెయ్య, ప్రశాంతకుమార్ పాల్గొన్నారు.

ఫ్యామిలీ డాక్టర్‌కు విశేష స్పందన

తవణంపల్లె: మండలంలోని సరకల్లులో నిర్వహించి న ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పంద న లభించింది. మండల వైద్యాధికారి డాక్టర్ ధాత్రేయచౌదరి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉ చితంగా మందులు అందజేశారు. హెల్త్ సూపర్‌వైజర్ అమరావతి, హెల్త్ అసిస్టెంట్ సుబ్రమణ్యం రెడ్డి, ఏఎన్‌ఎం, ఎంఎల్‌హెచ్‌పీ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పనులు చేసినా బిల్లులు ఇవ్వలేదు

- టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ బిల్లులు చేసుకున్నార్ సార్
- ఎంపీడీఓకు ఫిర్యాదు చేసిన కూలీలు


ఎంపీడీఓకు ఫిర్యాదు చేస్తున్న కూలీలు

యాదమరి: యాదమరి పంచాయతీలో ఉపాధి హామీ పథకంలో పనులు చేసినా మాకు బిల్లులు పెట్టలేదు. మేము చేసిన పనులకు టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ బిల్లులు పెట్టుకొని నగదు కాజేశారు అని ఉపాధి కూలీలు ఎంపీడీఓ శివరాజ్‌కు మంగళవారం ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పెరుమాళ్లపల్లె వద్ద నున్న జగనన్న కాలనీ ఆనుకొని పూలకండిగ గ్రామం వరకు వర్క్ రూ.4.21లక్షల పనులు చేశామన్నారు. మొదట్లో బిల్లులు పెట్టిన తరువాత చివర్లో రెండువారాల పనులకు సంబంధించి ఫీల్డ్ అసిస్టెంట్ ఢిల్లీబాబు మస్టర్ బిల్లు పెట్టమన్నా పెట్టలేదు. కార్యాలయంలో అడిగితే పని దినాలు అయిపోయాయని చెప్పి పంపేశారు. తర్వాత ఫీల్డ్ అసిస్టెంట్ వారి బంధువుల పేర్లపై బిల్లులు పెట్టి నగదు డ్రా చేసి స్వాహా చేశారు. అక్కడే రెండో కాలువ పనులు 18 క్యూబిక్ మీటర్లు పనిచేసినట్లు తెలిపారు. ఆ పనులకు బిల్లులు పెట్టాలని చెప్పినా పట్టించుకోలేదన్నారు. దీనిపై అధికారులను అడిగిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాని ఫీల్డ్ అసిస్టెంట్ వారి బంధువుల పేర్లుతో మస్టర్ నెంబర్లు 6077, 6078, 6079 బిల్లులు పెట్టి నగదు స్వాహాచేశారని వివరించారు. ఫీల్డ్ అసిస్టెంట్ ఢిల్లీబాబు వలంటీర్‌గా ఉండడంతో గత సంవత్సరంగా అతని భార్యను ఫీల్డ్ అసిస్టెంట్‌గా పెడుతున్నట్లు అధికారులకు చెప్పి పెట్టించారు. దీంతో వారు తమ గ్రామంలో ఉన్న వారి జాబ్ కార్డులతో రూ.లక్షల్లో బిల్లులు స్వాహాచేశారు. మేము చేసిన పనులకు మా పేర్లు లేకుండా వేరేవారి పేర్లతో బిల్లులు డ్రా చేస్తున్నారని ఎన్ఆర్‌జీయస్ అధికారులకు చెప్పినా వారు పట్టించుకోక బిల్లులు మంజూరు చేశారని, వారిపై కూడ విచారణ చేయాలని కూలీలు ఎంపీడీఓకు తెలిపారు. ఎంపీడీఓ మాట్లాడుతూ సమగ్రంగా విచారించి స్వాహా చేసిన నగదును రాబడుతామని, అలాగే విచారణలో తప్పులు చేసిన వారిపై చర్యలు తీసుకుని పై అధికారులకు నివేదికలు పంపి వారిని తొలగిస్తామని, మీరు చేసిన పనులకు బిల్లులు ఇప్పిస్తామని చెప్పారు.

హుటాహుటిన పంచాయతీలు

యాదమరి పంచాయతీకి చెందిన కూలీలు ఎంపీడీఓకు ఫిర్యాదు చేయడంపై ఏపీఓ కవితా ఫీల్డ్ అసిస్టెంట్‌కు, కూలీలకు పంచాయతీ నిర్వహించారు. ఫీల్డ్ అసిస్టెంట్ బంధువులపై డ్రా చేసిన నగదు తెచ్చి ఇచ్చేయాలని సూచించారు. ఇలా చేస్తే విధుల నుంచి తొలగిస్తామని హెచ్చరించారు. అతను రెండు నెలలు సమయం తీసుకున్నట్లు సమాచారం. అలాగే ఎవ్వరికి ఫిర్యాదు చేయకండి చేసిన పనులకు బిల్లులు పెడతానని కూలీలకు హామీ ఇచ్చి పంపినట్లు కూలీలు చెప్పారు. ఇలా అధికారులు పంచాయతీలు పెట్టడం ఎంతవరకు సమంజసమో ఉన్నతాధికారులు గుర్తించాల్సి ఉంది.

పంచాంగ శ్రవణానికి సర్వం సిద్ధం


ధ్వజస్తంభ అలంకరణకు సిద్ధంగా సుగంధ పుష్పాలు

కాణిపాకం(యాదమరి): తెలుగు సంవత్సరాదికి కాణిపాక వరసిద్ధి వినాయకస్వామి ఆలయం సర్వాంగసుందరంగా అలంకరిస్తున్నారు. బుధవారం ఉగాది పండుగకి ఆలయంలో సుపథ మండపం, ధ్వజస్తంభం, ఆలయంలో భక్తులకు స్వాగత ద్వారాలు, కల్యాణ మండపంలో విదేశీ పుష్పాలు, సుగంధ పుష్పాలతో అలంకరిస్తున్నారు. ఆలయంలోని కల్యాణ వేదికలో బుధవారం ఉదయం సిద్ధి, బుద్ధి, సమేత వినాయకస్వామి ఉత్సవ విగ్రహాలు కొలువుదీర్చి ఆలయ అర్చక వేదపండితులు పంచాంగ శ్రవణం చదవనున్నారు. అనంతరం భక్తులకు ఉగాది పచ్చడిని పంచి పెట్టనున్నారు. ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, ఈఓ వెంకటేశు అన్ని ఏర్పాట్లు చేసి సర్వం సిద్ధం చేశారు.

బంగారు భవితకు విద్యే పునాది

బంగారుపాళెం: విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు విద్యే పునాదని సీఐ నరసింహారెడ్డి అన్నారు. స్థానిక గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులకు మంగళవారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు ఉచితంగా అందజేశారు. ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





